క్లుప్తంగా

ఓడీచెరువు ఎస్ఐగా మల్లికార్జున రెడ్డి



అమడగూరు: ఓడీచెరువు మండల ఎస్ఐగా మల్లికార్జున రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గాండ్లపెంట ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల వైఎస్సార్సీపీ నాయకులు ఎస్ఐని కలసి అభినందనలు తెలిపారు.

పరామర్శ



గాయపడిన వారిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తిటౌన్: బుక్కపట్నం మండలం పాముదుర్తి వెంకటాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు లక్ష్మీనారాయణ, అతడి కుమారుడు నాగార్జున కొద్ది రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శుక్రవారం వారిని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

కదిరి టౌన్: పట్టణంలోని మాదిగ ఉద్యోగుల సమాఖ్య కార్యాలయంలో విశ్వరూప మహాపాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు నాగేంద్రనాథ్ మాట్లాడుతూ.. శనివారం కదిరి మండలం అలంపూర్ నుంచి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. పాదయాత్రకు మాదిగ ఉద్యోగులు , మండల నాయకులు తరలిరావాలని కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్



స్వాధీనం చేసుకున్న బైకులు, నగదుతో ఎస్ఐ శ్రీనివాసులు

బత్తలపల్లి: మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై శుక్రవారం పోలీసులు దాడి చేశారు. ఇద్దరు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.6,400 స్వాధీనం చేసుకున్నట్లు బత్తలపల్లి ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు. అలాగే రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.


కేబుల్ చోరీపై ఫిర్యాదు

నల్లమాడ: మండలంలోని బాపనకుంట పరిసరాల్లో వ్యవసాయ బోరుబావుల వద్ద కేబుల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు బాధిత రైతులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వలీబాషాకు ఫిర్యాదు చేశారు. గురువారం రాత్రి 10 మంది రైతులకు చెందిన కేబుల్‌ను దొంగలించారని తెలిపారు. కేబుల్ విలువ రూ.50 వేలు ఉంటుందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు తరచూ కేబుల్‌ను ఎత్తుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

కనగానపల్లి: వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని సర్వశిక్ష ఉద్యోగుల జేఏసీ ప్రధాన కార్యదర్శి రామన్న డిమాండ్ చేశారు. శుక్రవారం వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ మండల సర్వశిక్ష కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు సీఆర్‌పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గొడవలకు దిగితే ఉపేక్షించం



మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటనారాయణ

గాండ్లపెంట: ఆటోడ్రైవర్లు, ప్రైవేటు వాహనదారులు ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని ఎస్ఐ వెంకటనారాయణ సూచించారు. శుక్రవారం ఆయన రెక్కమాను గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలిచ్చారు. హోటళ్లలో ఎలాంటి గొడవలకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. ప్రశాంత వాతావరణంలో వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. చెత్త చెదారాన్ని రోడ్లమీద పడవేయకుండా ఒక చోట వేయాలన్నారు. పరిశుభ్రత పాటించాలని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న లక్ష్యం



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 17వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వార్డులోని ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పలువురు వార్డులోని ప్రజలు చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అక్కడే ఉన్న అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే.. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే ధ్యేయమన్నారు. అందులో భాగంగా 40 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, తాగునీటి సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు సూచించారు. పారదర్శకంగా పని చేసి, అర్హత ఉన్న వారందరికీ పథకాలు అందించాలని తెలిపారు. ఎక్కడైనా ఏ చిన్న అవినీతి ఆరోపణ వచ్చినా సహించేది లేదన్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎల్లప్పుడు తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలూరి వెంకటరాముడు, చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, పెనుజూరి నాగరాజు, బ్రహ్మయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ నాగభూషణ, హౌసింగ్ ఏఈ బాలాజీ, ఎస్ఐ మహ్మమద్ రఫీ, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు కాచర్ల అంజి, చాంద్‌బాషా, బైముతక రమణ, పరంధామరెడ్డి, చందు, జింకా కమ్మగిరి, కోళ్లమరం కేశవరెడ్డి, బీరే కేశవ, కోఆప్షన్ మెంబర్ కరీం, సుభాన్, బెస్త వెంకటరమణ, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్ జగనే రావాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి
- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంపై సన్నాహక సమావేశం

ప్రశాంతి నిలయం: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కొనసాగి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిందేనని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్ (ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలంటే) కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. తొలుత సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులు,కార్యకర్తలకు వీడియో ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనకు, గత చంద్రబాబు పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు పూర్తిగా అర్థమయ్యేలా చెప్పేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వం అవినీతి పాలన కారణంగా చంద్రబాబు జైలు పాలయ్యాడని తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన చంద్రబాబు అవినీతి చిట్టాను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఎక్కడా వివక్ష లేకుండా పార్టీలు, కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన తీరును ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపక్షాల కుట్రలను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ జగనన్న ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గంలో గత నాలుగేళ్లుగా జరిగిన అభివృద్ధి పనులను కూడా ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ప్రతిభా అవార్డు ప్రదానం



ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న గాయిత్రి

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపో కండక్టర్ గంగాప్రసాద్ కుమార్తె గాయిత్రికి ఏపీఎస్ ఆర్టీసీ క్రెడిట్ కో–ఆపరేటివ్ సొసైటీ వారు నగదు బహుమతి, రాష్ట్రస్థాయి ప్రతిభా అవార్డు అందజేశారు. శుక్రవారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య భవన్‌లో జరిగిన 68వ సీసీఎస్ మహాసభల్లో ఈ నగదు అవార్డును ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు చేతుల మీదుగా అందుకుంది. 2023 విద్యా సంవత్సరంలో గాయత్రి బీఏ కోర్సులో అత్యుత్తమ మార్కులు సాధించింది. కదిరి డిపో కండక్టర్ కూతురికి రాష్ట్రస్థాయి అవార్డు రావడంతో డీఎం మైనుద్దీన్, అసిస్టెంట్ డీఎంలు హరిమోహన్, హరిత, డిపో కార్యదర్శి బైరిశెట్టి, శంకరప్ప, రవీంద్ర తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీసీఎస్ డెలిగేట్ ఎన్వీ రమణ, సుబ్బారెడ్డి, ఆర్టీసీ ఆపరేషన్స్ డైరెక్టర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలసిన ఎస్ఐలు



ఎస్పీ మాధవరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్ఐ బలరాం

పుట్టపర్తి టౌన్: ఇటీవల ఓడీచెరువు, అమడగూరు ఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరించిన బలరాం, మల్లికార్జున రెడ్డి శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. చిత్తూరు జిల్లాలో పని చేస్తున్న బలరాం , గాండ్లపెంటలో పని చేస్తున్న మల్లికార్జునరెడ్డి బదిలీపై వచ్చారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం

నల్లమాడ: మండలంలోని వివిధ పంచాయతీల పరిధిలో నిర్మించిన ప్రభుత్వ భవన సముదాయాలను శనివారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఉదయం 8 గంటలకు యర్రవంకపల్లిలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, సచివాలయ భవనాలను ప్రారంభిస్తారు. అలాగే ఉదయం 9 గంటలకు వేళ్లమద్దిలో ఆర్‌బీకే, హెల్త్ సెంటర్, 10 గంటలకు పాతబత్తలపల్లి ఆర్‌బీకే, హెల్త్ సెంటర్, 11 గంటలకు నల్లమాడ 1, 2, 3 ఆర్‌బీకేలను, మధ్యాహ్నం 12 గంటలకు గోపేపల్లి గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తారని పార్టీ కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వలంటీర్లు పాల్గొనాలని కోరాయి.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు



ఫుట్‌పాత్ వ్యాపారులకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

బత్తలపల్లి: బత్తలపల్లి కూడలిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా అందరూ సహకరించాలని బత్తలపల్లి ఎస్ఐ పి.శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం సాయంత్రం బత్తలపల్లి కూడలిలో వ్యాపారాలు నిర్వహించుకునే దుకాణాదారులు, ఫుట్‌పాత్ వ్యాపారులు, ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వ్యాపారాలు నిర్వహించుకునే వారికి సహకరిస్తామన్నారు. దుకాణాల ముందు రోడ్డుపైన ఉన్న మార్కులోపు వాహనాలు పార్కింగ్ చేసుకునేలా వాహనదారులకు సూచించాలన్నారు. లేకపోతే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు నిర్వహించే వారికి కూడా వర్తిస్తుందన్నారు. తమ వద్దకు వచ్చే వారికి కూడా అలాగే సూచనలు ఇవ్వాలన్నారు. ఆటో డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామంటే కుదరదని హెచ్చరించారు. సీరియల్ వారిగా వచ్చి ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్లాలన్నారు. ఇష్టారాజ్యం ప్రయాణికులను ఎక్కించుకుని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.

ఎస్ఐకి సన్మానం

నల్లచెరువు: భగత్‌సింగ్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఖాజా ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు నల్లచెరువు నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన లింగన్నను శుక్రవారం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రయాణికులను పరిమితికి మించి ఆటోల్లో ఎక్కించుకోవద్దని డ్రైవర్లకు సూచించారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడపితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులను తమ గమ్యాలకు సురక్షితంగా చేర్చాలన్నారు.

ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి చర్యలు



సమస్యలు తెలుసుకుంటున్న డీఎం మైనుద్దీన్

పుట్టపర్తి టౌన్: ప్రయాణికులు తెలిపిన సమస్యలకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని డిపో మేనేజర్ ఇనయతుల్లా పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహించారు. అమడుగూరు కొక్కంటి మీదుగా మదనపల్లికి బస్సు నడపాలని అమడుగూరు చెందిన లక్ష్మణరావు కోరారు. 2 లేదా 3 రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని డిపో మేనేజర్ తెలిపారు. పుట్టపర్తి నుంచి కదిరి, పులివెందల, మర్కాపురం మీదుగా శ్రీశైలం వరకూ బస్సు సౌకర్యం కల్పించాలని గోరంట్ల మండలం కరావులపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి కోరారు. పుట్టపర్తి నుంచి తిమ్మమ్మ మరిమాను, కటారుపల్లి వేమన సమాధికి బస్సు సౌకర్యం కల్పించాలని కటార్లపల్లికి చెందిన రమణారెడ్డి విన్నవించారు. ఆయా రూట్లలో సర్వే చేపట్టి, చర్యలు తీసుకుంటామని డీఎం తెలిపారు. ప్రతి నెలా డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. డిపోకు సంబంధించి సమస్యలు, సూచనలు, సలహాలు ఇవ్వొచ్చని తెలిపారు.

కురుమాలకు బస్సు నడపాలి

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపోలో శుక్రవారం డీఎం మైనుద్దీన్ ఆధ్వర్యంలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించారు. కదిరి డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యలను ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు. సెలవు రోజుల్లో కూడా స్కూల్ బస్సులను ప్రయాణికుల సౌకర్యార్థం నడపాలని అమడగూరు మండలానికి చెందిన లక్ష్మీనారాయణ, రామచంద్రారావు కోరారు. అలాగే కదిరి నుంచి కురుమాలకు బస్సు సర్వీసు నడపాలని రామాంజినేయులు అనే ప్రయాణికుడు కోరారు. ఆయా రూట్లలో సర్వే నిర్వహించి బస్సు సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని డీఎం హామీ ఇచ్చారు.

కట్నం వేధింపుల కేసు నమోదు

తలుపుల: మండలంలోని పూలవాండ్లపల్లికి చెందిన మల్లికార్జున, అతడి తల్లిదండ్రులు అంజినమ్మ, రమణయ్యపై అదనపు కట్నం వేధింపుల కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ రవికాంత్ తెలిపారు. వివరాలు.. ఎర్రిపల్లికి చెందిన వెంకటేష్ కుమార్తె గంగాదేవిని రెండేళ్ల క్రితం పూలవాండ్లపల్లికి చెందిన మల్లికార్జునకు ఇచ్చి వివాహం చేశారు. వివాహ సమయంలో 6 తులాల బంగారు, రూ.లక్ష కట్నంగా ఇచ్చారు. అయితే మరింత కట్నం తీసుకురావాలంటూ గంగాదేవిని కుటుంబ సభ్యులు నిత్యం వేధిస్తున్నారు. మరో రూ.లక్ష నగదు, 4 తులాల బంగారు, ఇంటి స్థలం తీసుకురావాలంటూ తనను ఇబ్బంది పెడుతున్నారని గంగాదేవి శుక్రవారం పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



గాండ్లపెంట మండలం వేపరాల సచివాలయంలో రెఫరల్ కార్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

ఎన్పీకుంట: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మేకలచెరువు పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. సుమారు 245 మందికి వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, ఎంపీడీఓ ఆదినారాయణ, వైద్యాధికారులు డాక్టర్ ఆసియా, డాక్టర్ ఆనంద్‌వర్ధన్ పాల్గొన్నారు.

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని నిజాంవలీ కాలనీ వార్డు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఒక వరం లాంటిదన్నారు. పేదలకు ఇంటి వద్దకే మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు. పట్టణంలో నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లను రూ.3 కోట్లతో నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, పట్టణ అధ్యక్షుడు కె.జిలాన్, నాయకులు పరికి సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల పరిధిలోని వేపరాల సచివాలయంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. జగనన్న అధికారంలోకి రాగానే 98 శాతానికి పైగా వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చారని తెలిపారు. ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించుకున్న వ్యక్తి ఏ పని చేయలేని సమయంలో ఆరోగ్య ఆసరా ద్వారా రోజుకు రూ.250 ప్రకారం నెలకు రూ.5 వేలు రోగి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. పేదలకు ఆసరాగా నిలబడిన ముఖ్యమంత్రికి ప్రజలంతా తోడుగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు మహేశ్వరమారుతి, బాబాఫక్రుద్దీన్, డాక్టర్ అనూరాధ, ఆప్తాలమిస్ట్ ఉపజ్ఞ, ఎంపీడీఓ రామానాయక్, మండల ప్రత్యేకాధికారి మోహన్‌రామ్, ఎంపీపీ తాతం జగన్మోహన్, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, పార్టీ మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: పట్టణంలోని దుర్గానగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ కాచర్ల లక్ష్మి పలువురికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ షంషాద్ బేగం, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సెల్వియా సాల్మన్, వైద్యులు నీరజ, ప్రియాంక, గౌతమి, శ్వేత, శ్రీదేవి, ఆప్తాలమిక్ వైద్యులు ఉరుకుందప్ప పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల పరిధిలోని దొరిగిల్లు గ్రామంలో శుక్రవారం డాక్టర్ రాజేంద్ర, నాగేంద్రనాయక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో ముదిగుబ్బ మండల నాయకులు ఇందుకూరి నారాయణరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

తాడిమర్రి: మండల కేంద్రంలోని సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు జ్యోతిర్మయి, కృష్ణ ప్రసాద్ తదితర వైద్య సిబ్బంది రోగులకు వైద్య చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ నాగరాజు, ఈఓఆర్డీ కామాక్షి, ఎంఈఓ వెంకటేష్, ఏపీఓ సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ బీసాని లింగమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మండల పరిధిలోని యర్రదొడ్డిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. పట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు ప్రమీల రోగులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ కృష్ణారెడ్డి, ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, సర్పంచ్ తోట లక్ష్మి పాల్గొన్నారు.

కొత్తచెరువు: మండల పరిధిలోని బైరాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. 37 మందికి వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామాంజినేయ రెడ్డి, ఈఓఆర్డీ సిద్ధారెడ్డి, డాక్టర్లు అశ్వర్థకుమార్, సునీల్ పాల్గొన్నారు.

తనకల్లు: మండల పరిధిలోని కోటపల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ముబిషీరా, వైద్యులు వివిధ రోగాలతో బాధపడుతున్న రోగులకు పరీక్షించి మందులను అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో పోష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పూల నరసింహులు, సర్పంచ్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

నల్లమాడ: నల్లమాడ–3 సచివాలయం పరిధిలోని ఎద్దులవాండ్లపల్లిలో శుక్రవారం అధికారులు 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. 217 మందికి వైద్య సేవలు అందించినట్లు అధికారులు పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి, డీసీహెచ్ఎస్ డాక్టర్ తిప్పేంద్రనాయక్, మండల ప్రత్యేకాధికారి, డీఈఓ మీనాక్షి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపర్చారు. ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, ఎంపీడీఓ కొండన్న పాల్గొన్నారు.

అమడగూరు: డబురువారిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓడీచెరువు ఎంపీపీ ఫరీవ్స్‌భాను మాట్లాడుతూ.. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షామీర్ బాషా, డీఎల్‌డీఓ శ్రీనివాసరెడ్డి, ప్రత్యేకాధికారి రమేష్, ఎంపీడీఓ వరలక్ష్మి, తహసీల్దార్ రామనాథరెడ్డి, వైద్యాధికారులు భాను ప్రకాష్ నాయక్, కమల్ రోహిత్ పాల్గొన్నారు.



తనకల్లు మండలం కోటపల్లి సచివాలయంలో చిన్నారిని పరీక్షిస్తున్న వైద్యురాలు



నల్లమాడ మండలం ఎద్దులవాండ్లపల్లిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్

రాష్ట్ర స్థాయి పోటీలకు ఆదర్శ విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ పద్మజా దేవి

రాప్తాడు: మండలంలోని స్థానిక ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు పలు క్రీడల్లో జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ పద్మజా దేవి, పీఈటీ బాలగొండ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ అండర్–17, 19 విభాగాల్లో గత నెల 27, 28, 29వ తేదీల్లో అనంతపురంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచారని అన్నారు. అండర్–19 విభాగంలో వాలీబాల్ పోటీల్లో లక్ష్మీ, ఖోఖోలో లికిత, సాఫ్ట్ బాల్‌లో సాయి కుమార్, తన్మయి, పావని, బేస్ బాల్‌లో వరుణ్, మనోజ్, బాల్ బ్యాడ్మింటన్‌లో కే చరణ్, సి.చరణ్, అండర్–17 విభాగంలో టెన్నిస్‌లో క్రిపాల్, అజయ్ ఎంపికయ్యారన్నారు. వీరు అక్టోబర్, నవంబర్ నెలలో జరిగే వివిధ ప్రాంతాల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.